నమస్తే తెలంగాణ
నల్లగొండ, ఆదివారం 14 ఏప్రిల్ 2024
SUNDAY, APRIL 14, 2024

బాగా చదివితే మంచి భవిష్యత్ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, ఏప్రిల్ 13: విద్యార్థులు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జీవీఆర్ ఐఐటీ ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన 10 మంది విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు అర్హత పొందారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వారిని అభినందించారు. కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ జి.వెంకట్రావ్ పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని పలు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు అర్హత పొందిన విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అభినందించారు.

బీజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు

- విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య

మాట్లాడుతున్న అంబటి నాగయ్య

రామగిరి, ఏప్రిల్ 13 : సామాజిక సాంస్కృతిక విప్లవాలకు నాంది పలికిన మహాత్మాజ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల ఆలోచనలను నేటి పాలకులు కనుమరుగు చేస్తున్నారని, కేంద్రంలోని బీజేపీ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని సామాజిక విశ్లేషకుడు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం 77 ఏళ్ల స్వతంత్ర భారతం – దళితుల స్థితిగతులు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మేలు చేస్తూ దేశాన్ని నాశనం చేస్తుందన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతకు ముందు నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పగిళ్ల ధరణీధర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమిడాల పరశురాములు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సైదులు, న్యాయవాది దర్శనం నర్సింహ, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఎంవీఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

నల్లగొండలో మండల్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీసీ సంఘాల ప్రతినిధులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 13: బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు. శనివారం బీపీ మండల్ 42వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీలకు రిజర్వేషన్ల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మండల్ అని కొనియాడారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, పెదమాం వీరస్వామి, మంద శివ, ఈశ్వర్, శేఖర్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన నాయకులు

నల్లగొండ రూరల్ : బీపీ మండల్ వర్ధంతి ని పురస్కరించుకొని కలెక్టర్ బంగాళ ఎదురుగా ఉన్నా బీపీ మండల్ విగ్రహానికి పీఠ ర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, టీయూటీఎఫ్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణ యాదవ్, శంకర్ గౌడ్, తరాల పరమేశ్, సమీర్ కుమార్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో..

బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బీపీ మండల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగర్జున, నాయకులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి

- సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు

పెన్షనర్లను సన్మానిస్తున్న సంఘం నాయకులు

రామగిరి, ఏప్రిల్ 13 : రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. ఆంజనేయులు కోరారు. సంఘం నల్లగొండ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకొన్న 30 మంది పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. సంఘం మండలాధ్యక్షుడు గజవెల్లి సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి యాద వాసుదేవ్, జిల్లా, రాష్ట్ర నాయకులు జెల్లా పుల్లయ్య, సుధాకర్, కేశవాచారి, చక్రపాణి, అలీం, ముత్యాల కృష్ణయ్య, మహేశ్వర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

FUNCTION HALL FOR SALE
★నల్లగొండ జిల్లా, నార్కట్‌పల్లి మం॥, జువ్విగూడెం గ్రామంలో 2 ఎకరాల్లో సుగుణ గార్డెన్ (A/c) ఫంక్షన్ హాల్ అమ్మకమునకు కలదు. సంప్ర: 9182208391, 9959692796.
NT-NLG

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

FLAT FOR SALE
★Ready to move: 3BHK Flats for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711.
NT-718

PLOT FOR SALE
★HMDA Approved Affordable Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711.
NT-720

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.)
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

నిత్యం ప్రజల్లో ఉండే కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వేదికపై బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 13 : నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వీటి కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం పట్టణంలోని 1,2,3,4,5,18,19,20 వార్డుల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. రైతాంగానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ప్రభుత్వంపట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్ యాదవ్, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, ఆలకుంట్ల నాగరత్నం రాజు, బకరం వెంకన్న, బోనగిరి దేవేందర్, దేప వెంకట్‌రెడ్డి, జనార్దన్‌రావు, హరికృష్ణ, పేర్ల అశోక్, హరికృష్ణ, యాదగిరి, ప్రదీప్, సంపత్, పూలేందర్, కృష్ణయ్య, నాగార్జున పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 13: పట్టణంలోని నందిపహాడ్‌లోగల టీఎన్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వైన్స్ షాపు దగ్ధం

దగ్ధమైన వైన్స్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ చాంద్‌బీ

శాలిగౌరారం, ఏప్రిల్ 13 : మండల కేంద్రంలోని వైన్స్ షాపులో శుక్రవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు లేచి షాపు దగ్ధమైంది. మండల కేంద్రంలోని శ్రీదేవి వైన్స్ షాపు నిర్వాహకులు రాత్రి 10 గంటలకు దుకాణాన్ని మూసివేసి వెళ్లారు. రాత్రి 12 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షాపులో మంటలు లేచాయి. గమనించిన స్థానికులు యజమానులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకొని షాపునకు కరెంట్ సరఫరాను నిలిపి వేసి, మంటలను ఆర్పివేశారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, నకిరేకల్ ఎక్సైజ్ ఎస్ఐ చాంద్‌బీ శనివారం వైన్స్‌ను సందర్శించి వివరాలు సేకరించారు. రూ.50వేల నగదు, ఫ్రిజ్‌లు, సీసీ కెమెరాలు, ఫర్నీచర్‌తో పాటు మద్యం బాటిళ్లు దగ్ధమైనట్లు వైన్స్ నిర్వాహకుడు బట్ట సైదులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

960 మందికి కంటి పరీక్షలు

శిబిరం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 13 : మండలంలోని గుండ్రాంపల్లిలో ఈ నెల 5న ప్రారంభమైన కంటి వైద్య శిబిరం శనివారం ముగిసింది. డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి, దయాకర్‌రెడ్డి, అమెరికా తెలుగు అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏసిరెడ్డి శ్రీరాంరెడ్డి, ఏసిరెడ్డి కృపాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆట, చెన్నైకి చెందిన శంకర్ నేత్రాలయం సౌజన్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 960 మందికి కంటి పరీక్షలు, 86 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి మెడికల్ కిట్లను అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, వైద్యులు శంకర్, అభిశిక్త, శ్వేత, తమిళ్, గోపీనాథ్, మురళి, భరత్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బైరం రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న న్యూస్ స్కూల్ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి

న్యూస్‌స్కూల్‌కు వాటర్ కన్జర్వేషన్ అవార్డు

రామగిరి, ఏప్రిల్ 13: తెలంగాణ జలమండలి సూచనలతో జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజలను చైతన్యం చేసినందుకు జిల్లా కేంద్రంలోని యాటకన్నారెడ్డి కాలనీలోని న్యూస్ స్కూల్‌కు రాష్ట్ర స్థాయి వాటర్ కన్జర్వేషన్– 2024 అవార్డు లభించింది. శనివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్‌రెడ్డి, భూగర్భ జల విభాగం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మయ్య పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డికి అవార్డు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర జలమండలి సూచనలతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు జల సంరక్షణపై స్వచ్ఛందంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సీఈఓ టి.సురేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ అల్లుబెల్లి తిరుమల్‌రెడ్డి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ చైతన్యరెడ్డి, పి.సాయి పాల్గొన్నారు.

గాయత్రి స్కూల్‌కు

మర్రిగూడ : మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ గాయత్రి స్కూల్‌లో వివిధ కార్యక్రమాలు నిర్వహించి నీటి పొదుపుపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ ఐతగోని పాండరయ్యకు వాటర్ కన్జర్వేషన్–2024 అవార్డు దక్కింది. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గాంధీ సంస్థల వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్‌రెడ్డి ఆయనకు అవార్డు అందించారు.


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మునుగోడు, ఏప్రిల్13 : మండలంలోని సింగారం గ్రామపరిధిలోని నేరటోనిగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి అలరించారు. కార్యక్రమంలో ఎంఈఓ కూకుంట్ల నర్సింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం అందించాలి

- ఎస్ఐ సైదాబాబు

చిట్యాల, ఏప్రిల్ 13 : దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ సైదాబాబు కోరారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు బయట నిద్రించే వారు మెడల్లో బంగారు ఆభరణాలు వేసుకోవద్దని, ఊర్లకు వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు ఉంచవద్దని సూచించారు. ఇంటికి తాళం వేస్తే అది కనిపించకుండా కర్టెన్ వేయాలని, ఇంట్లో లైట్ వెలిగేలా చూసుకోవాలన్నారు. ఒంటరిగా పొలం పనులకు వెళ్లే మహిళలు మెడలో బంగారు ఆభరణాలు ధరించవద్దని సూచించారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే 100కు లేదా, 8712670187 నంబర్లకు కాల్ చేసి చెప్పాలని కోరారు.

ఆర్థిక సాయం

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 13 : మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన బైరోజు పోతులూరు ఇటీవల మృతి చెందాడు. ఎంపీటీసీ వంకాయలపాటి రత్నకుమారీచలపతిరావు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10 వేల నగదు, 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిందాల, మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాయకులు పెలప్రోలు సైదయ్య, శ్రీనివాస్, గుడిపాటి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఆంజనేయులు, రవి, కుంజ శ్రీను పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చర్యలు

- ఎంపీడీఓ కరుణాకర్‌రావు

అడవిదేవులపల్లి, ఏప్రిల్ 13: మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీఓ కరుణాకర్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి నీటి ట్యాంక్‌లు, మోటర్లను, పైపులైన్లు, పశువుల నీటి తొట్లు, నర్సరీలను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 : నల్లగొండ త్రీడీ యూత్, నార్కట్‌పల్లి స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం డాక్టర్ సుధీర్ బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో దేవుడు వెంకన్న, పైళ్ల శంకర్, బాల్‌రెడ్డి, లోహిత్, సైదులు, శివ, రాజశేఖర్‌రెడ్డి, వెంకన్న, భాస్కర్‌రెడ్డి, రాములు, రంజిత్, మహేశ్, విజయ్, గణేశ్, ప్రసాద్, త్రీడీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో వసతులు కల్పించాలి : ఎంపీడీఓ శర్మ

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 13 : జాతీయ ఉపాధిహామీ పనులు నిర్వహించే కూలీలకు పని ప్రదేశంలో వసతులు కల్పించాలని ఎంపీడీఓ శేషగిరిశర్మ ఆదేశించారు. శనివారం మండలంలోని గోగువారిగూడెం గ్రామంలో జరుగుతున్న చెరువు పూడికతీత పనులను పరిశీలించారు. కూలీలకు దినసరి వేతనం రూ.300 పడే విధంగా పనులు చేయించాలని కోరారు. ఆయన వెంట ఎంపీఓ మాచర్ల కళావతి, సిబ్బంది ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మర్రిగూడ, ఏప్రిల్ 13 : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామ ఎస్సీ కాలనీలోగల రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి ఎంపీటీసీ శిలువేరు విష్ణు శనివారం రూ.11వేల విరాళం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్.శ్రీను, పర్వతాలు, జిల్లా కృష్ణ, తిరుమలేశ్ పాల్గొన్నారు.

రెండేండ్లలో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తాం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 13 : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు రెండేండ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు, డిండి రిజర్వాయర్ పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని శివసాయి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో సీఎల్పీ మాజీ ఉప నేత కుందూరు జానారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి పారుదల శాఖపై ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని కంబాలపల్లి, పొగిళ్ల, పెద్దమునిగల్, పెద్దగట్టు, అక్కంపల్లి లిఫ్టులను పూర్తి చేయడంతో పాటు గాజుపేడ, చిత్రియాలలో లిఫ్టులను నిర్మించేందుకు నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బాలూనాయక్, కుందూరు జయవీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, లింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంఏ. సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, వేణుధర్‌రెడ్డి, ఎంపీపీలు పార్వతీచందునాయక్, జాన్‌యాదవ్, భవానీ, రేఖ, జడ్పీటీసీలు బాలూనాయక్, పస్నూరి పార్వతమ్మ, శోభ ఏవీ.రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

గుర్రంపోడ్, ఏప్రిల్ 13: మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ జాల చిన సత్తయ్య ఆధ్వర్యంలో స్వామివారి 7వ వార్షికోత్సవం సందర్భంగా ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠాపన, కల్యాణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గాలి సరితారవికుమార్‌గౌడ్, ఎంపీటీసీ కుప్ప రాములు గౌడ్, మాజీ సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, ఆలయ వైస్ చైర్మన్ వెలుగు భిక్షం, నాయకులు తగుళ్ల సర్వయ్య, చనమళ్ల మాధవ జగదీశ్వర్‌రెడ్డి, కుప్ప అమరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మునుగోడు, ఏప్రిల్13 : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదులను ఓడించాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు ఐతగోని విజయ్‌గౌడ్, జీఎంపీస్ జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేశ్, నాయకులు జెర్రిపోతుల ధనంజయ్‌గౌడ్, వరికుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి పాల్గొన్నారు.

ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

టీఎస్ యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

రామగిరి, ఏప్రిల్ 13 : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తూ అనేక జీవోలను సాధించామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమళ్ల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, నాయకులు రమాదేవి, మురళయ్య, ఇఫ్తికార్ అలీ, సీహెచ్.రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో యూటీఎఫ్ జెండాను సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పులిపాటి పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకటేశ్వర్లు, కోశాధికారి బి.యాదయ్య, జిల్లా ప్రతినిధి డి.సుందరయ్య నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలి

- ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

అయిటిపాములలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్, ఏప్రిల్ 13 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు ఆదేశించారు. మండలంలోని అయిటిపాముల మోదుగుచెరువులో జరుగుతున్న పూడికతీత పనులను శనివారం ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు వేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులకు మాత్రమే చెరువులోని ఒండ్రు మట్టిని తరలించే అవకాశం కల్పించాలని, ఇతరులు మట్టిని తరలిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏపీఓ కడెం రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఎఫ్ఏ లక్ష్మణ్ ఉన్నారు.

దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీని ఓడించండి

- సీపీఎం మండల కార్యదర్శి పెద్దులు

మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 13 : ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారపోయడం, మతోన్మాదాన్ని పెంచి పోషించడం ద్వారా దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీని ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్ని వస్తువుల ధరలను పెంచుతూ సామాన్యులపై పెనుభారం మోపుతోందన్నారు. ఆయన వెంట నాయకులు దండు రవి, కల్లూరి యాదగిరి ఉన్నారు.